# A.P.P.S.C.
## GROUP - I, II, J.L.
### జి.ఎస్. – జనరల్ సైన్స్

**1.** ప్రొంటొసిల్ అనే సల్ఫాడ్రగ్ వేటివల్ల కలిగే వ్యాధులను నివారిస్తుంది?

ఎ) బ్యాక్టీరియా

బి) శిలీంద్రాలు

సి) హెల్మింథిస్ పరాన్నజీవులు

డి) ప్రోటోజోవా పరాన్నజీవులు

**2.** జతపరచండి.

| | |
|---|---|
| 1) క్లోరమ్ ఫెనికాల్ | ఎ) కీటకనాశని |
| 2) మిబెండజోల్ | బి) యాంటీ హెల్మింథిస్ ఔషధం |
| 3) డై ఇథైల్ కార్బమజిన్ | సి) టైఫాయిడ్, మెనింజిటిస్ |
| 4) బెంజీన్ హెక్సా క్లోరైడ్ | డి) యాంటీ ఫైలేరియల్ ఔషధం |

| | 1 | 2 | 3 | 4 | | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎ) | బి | సి | డి | ఎ | బి) | సి | బి | డి | ఎ |
| సి) | సి | డి | బి | ఎ | డి) | బి | డి | సి | ఎ |

**3.** యాంటీ ఫైరటిక్ ఔషధాలు ఏ విధంగా పనిచేస్తాయి?

ఎ) నొప్పిని తగ్గించడానికి

బి) వాపును తగ్గించడానికి

సి) ఉష్ణోగ్రతను తగ్గించడానికి

డి) సూక్ష్మజీవులను చంపడానికి

**4.** అసిటైల్ సాలిసిలిక్ ఆమ్లం అనేది ఏ ఔషధ రసాయనిక నామం?

ఎ) ఆస్ప్రిన్ బి) పారాసిటమాల్

సి) ఇబ్రూఫిన్ డి) పెన్సిలిన్

**5.** జతపరచండి.

| | |
|---|---|
| 1) 2, 4 - డి | ఎ) ఎలుకల మందు |
| 2) బోర్డాక్స్ మిశ్రమం | బి) గుల్మనాశిని |
| 3) జింక్ ఫాస్ఫైడ్ | సి) శిలీంద్రనాశకం |
| 4) ఫైరిథ్రిన్ | డి) కీటకనాశిని |

| | 1 | 2 | 3 | 4 | | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎ) | సి | బి | డి | ఎ | బి) | బి | సి | డి | ఎ |
| సి) | సి | డి | ఎ | బి | డి) | బి | సి | ఎ | డి |

**6.** కింది వాటిలో సరికానిది ఏది?

ఎ) ప్లీహం - బ్లడ్‌బ్యాంకు

బి) లింఫ్ - వడపోసిన రక్తం

సి) క్లోమం - అతిపెద్ద గ్రంథి

డి) చర్మం - అతిపెద్ద అవయవం

**7.** చక్కెరలను లేదా కార్బోహైడ్రేట్‌లను కిణ్వప్రక్రియ ద్వారా మార్పుచెందించి, ఆల్కహాల్ తయారు చేయడానికి ఉపయోగపడే సూక్ష్మజీవి ఏది?

ఎ) రైజోపస్ బి) ఈస్ట్

సి) అగారికస్ డి) పెన్సిలిన్

**8.** శిలీంద్రాల వల్ల కలిగే టిక్కావ్యాధి ఏ పంటపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది?

ఎ) వేరుశనగ బి) గోధుమ సి) వరి డి) చెరకు

**9.** సముద్రాల్లో ఎక్కువగా ఉండే డయాటమ్‌లు అనే శైవలాలకు సంబంధించి కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

1. వీటిని సముద్రంలో తేలియాడే పచ్చిక బయళ్లు అంటారు.
2. వీటిని ప్రకృతిలోని బంగారు అభరణాలు అంటారు
3. ఇవి చనిపోయిన తర్వాత డయాటమేషియస్ మృత్తికను ఏర్పరుస్తాయి

ఎ) 1, 3 బి) 1, 2, 3

సి) 1, 2 డి) 2, 3

**10.** జతపరచండి.

| | |
|---|---|
| 1) సెరిబ్రోస్పైనల్ ద్రవం | ఎ) జీర్ణాశయంలో ఉత్పత్తి అవుతుంది |
| 2) సయనోవియల్ ద్రవం | బి) గుండెచుట్టూ ఉండే పొరలో ఉంటుంది |
| 3) పెరికార్డియల్ ద్రవం | సి) కీళ్లమధ్య ఉండే ద్రవం |
| 4) జఠరరసం | డి) మెదడు, వెన్నుపాము చుట్టూ ఉంటుంది. |

| | 1 | 2 | 3 | 4 | | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎ) | ఎ | బి | సి | డి | బి) | డి | బి | సి | ఎ |
| సి) | ఎ | సి | డి | బి | డి) | డి | సి | బి | ఎ |

**11.** విటమిన్-కె కు సంబంధించి కిందివాటిలో సరికానిది-

ఎ) రసాయనికనామం ఫిల్లోక్వినోన్

బి) రక్తం గడ్డకట్టడానికి ఉపయోగపడుతుంది

సి) క్యారెట్‌లో ఎక్కువగా లభిస్తుంది.

డి) కాలేయంలో ప్రోథ్రాంబిన్ తయారీకి అవసరం

**12.** కిందివాటిలో తప్పుగా జతపరచిన దాన్ని గుర్తించండి.

ఎ) విటమిన్ - డి — యాంటీ రికెట్స్ విటమిన్

బి) విటమిన్ - సి — యాంటీ స్కర్వీ విటమిన్

సి) విటమిన్ - ఇ — యాంటీ స్టెరిలిటీ విటమిన్

డి) విటమిన్ - $బి_1$ — యాంటీ కొయాగ్యులెంట్ విటమిన్

**13.** రబ్బరుకు సంబంధించి కింది వాటిలో సరికానిదేది?

ఎ) లేటెక్స్ నుంచి తయారుచేస్తారు

బి) వల్కనైజేషన్‌కు గురిచేస్తారు

సి) మొక్క వేరు నుంచి లభిస్తుంది

డి) ఫైకస్ ఇలాస్టికా మొక్క నుంచి అస్సాం రబ్బరు లభిస్తుంది

**14.** 'కణజాల వర్ధనం' వల్ల కలిగే ప్రయోజనం-

ఎ) తక్కువ సమయంలో ఎక్కువ మొక్కలను ఉత్పత్తి చేయవచ్చు

బి) అరుదైన మొక్కలను వ్యాప్తిచెందించవచ్చు

సి) ఒకేరకమైన మొక్కలను ఉత్పత్తి చేయవచ్చు

డి) పైవన్నీ

**15.** సహజీవనానికి సంబంధించి కింది వాటిలో సరి కానిదేది?

ఎ) రైజోబియం బ్యాక్టీరియా - చిక్కుడు మొక్కల వేరు బొడిపెలు

బి) బ్యాక్టీరియా వైరస్ - లెకెన్‌లు

సి) ఇ.కోలై బ్యాక్టీరియా - మానవుడి జీర్ణాశయం

డి) ట్రైకోనింఫా - చెదపురుగుల జీర్ణనాళం

**16.** ఏకదళబీజ మొక్కలకు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.

ఎ) మామిడి, చిక్కుడు ఏకదలబీజ మొక్కలు

బి) ఏకదళబీజ మొక్కల్లో తల్లివేరు వ్యవస్థ ఉంటుంది

సి) వరి, గోధుమ ఏకదళబీజ మొక్కలు

డి) ఏకదళబీజ మొక్కల్లో జాలాకార ఈనెల వ్యాపనం ఉంటుంది.

**17.** జతపరచండి.

| | |
|---|---|
| 1) అరిస్టాటిల్ | ఎ) కణశాస్త్ర పితామహుడు |
| 2) రాబర్ట్‌హుక్ | బి) ఇమ్యునాలజీ పితామహుడు |
| 3) ఎడ్వర్డ్ జెన్నర్ | సి) జీవశాస్త్ర పితామహుడు |
| 4) నార్మన్ బోర్లాగ్ | డి) హరితవిప్లవ పితామహుడు |

| | 1 | 2 | 3 | 4 | | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎ) | సి | బి | డి | ఎ | బి) | సి | ఎ | బి | డి |
| సి) | బి | ఎ | డి | సి | డి) | బి | డి | సి | ఎ |

**18.** కింది వాటిలో టెరిడోఫైటా విభాగానికి చెందని

మొక్క ఏది?

ఎ) ప్యునేరియా

బి) లైకోపోడియం

సి) మార్సీలియా

డి) ఈక్విజిటం

**19.** కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.

ఎ) శిలీంధ్రాల అధ్యయనం - మైకాలజీ

బి) పక్షుల అధ్యయనం - ఆర్నిథాలజీ

సి) ఫలాల, విత్తనాల అధ్యయనం - కార్పాలజీ

డి) శైవలాల అధ్యయనం - ఆల్గాలజీ

**20.** 'రనథంబోర్ నేషనల్ పార్క్' ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) రాజస్థాన్ బి) కర్ణాటక

సి) ఉత్తరాఖండ్ డి) మహారాష్ట్ర

**21.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ అధ్యయనాన్ని 'ఆంద్రాలజీ' అంటారు

బి) సరీసృపాల అధ్యయనాన్ని 'హెర్పటాలజీ' అంటారు

సి) చేపల అధ్యయనాన్ని 'ఇక్తియాలజీ' అంటారు

డి) జలచర క్షీరదాల అధ్యయనాన్ని 'ఆర్నిథాలజీ' అంటారు

**22.** బయోస్ఫియర్ రిజర్వ్ ప్రాంతాలు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.

1) గల్ఫ్ ఆఫ్ మన్నార్ ఎ) మధ్యప్రదేశ్

2) కాంచన్‌జంగా బి) తమిళనాడు

3) నందాదేవి సి) సిక్కిం

4) పచ్‌మర్హి డి) ఉత్తరాఖండ్

| | 1 | 2 | 3 | 4 | | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎ) | బి | సి | డి | ఎ | బి) | డి | బి | ఎ | సి |
| సి) | బి | డి | సి | ఎ | డి) | ఎ | బి | డి | సి |

**23.** సరీసృపాలకు సంబంధించి సరికానిదేది?

ఎ) పూర్వ చరమాంగాలు ఉండవు

బి) సరీసృపాల నుంచి పక్షులు ఉద్భవించాయి

సి) సరీసృపాల్లో మొసలికి పూర్తి నాలుగు గదుల గుండె ఉంటుంది

డి) ఉడుము, బల్లి సరీసృపాల వర్గానికి చెందుతాయి

**24.** కింది వాటిలో ఇకైనోడర్మేటా విభాగానికి చెందని జీవి ఏది?

ఎ) స్టార్‌ఫిష్ బి) సీ ఆర్చిన్

సి) బ్రిటిల్‌స్టార్ డి) ముత్యపుచిప్ప

**25.** జతపరచండి.

1) జీవరసాయనిక సృష్టివాదం ఎ) డీవ్రిస్

2) బిగ్‌బ్యాంగ్ సిద్ధాంతం బి) వీస్‌మన్

3) బీజద్రవ్య సిద్ధాంతం సి) లెమాయిటర్

4) ఉత్పరివర్తన సిద్ధాంతం డి) ఒపారిన్, హాల్డేన్

| | 1 | 2 | 3 | 4 | | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎ) | సి | బి | డి | ఎ | బి) | ఎ | బి | డి | సి |
| సి) | డి | సి | బి | ఎ | డి) | డి | బి | సి | ఎ |

**26.** పరిణామానికి సంబంధించి లామార్క్ ప్రతిపాదించిన సూత్రం కానిది-

ఎ) పరిసరప్రభావ సూత్రం

బి) ఉపయుక్త నిరుపయుక్త సూత్రం

సి) ఆర్జితగుణాల అనువంశికత

డి) మనుగడకోసం పోరాటం

**27.** మొక్కల్లో కిరణజన్య సంయోగక్రియ ఏ భాగంలో జరుగుతుంది?

ఎ) పత్రాలు బి) కణాలు

సి) హరితరేణువులు డి) పత్రహరితం

**28.** శ్వాసక్రియ జరపని జీవులేవి?

ఎ) మొక్కలు బి) వైరస్

సి) శిలీంధ్రాలు డి) శైవలాలు

**29.** అవాయు శ్వాసక్రియకు సంబంధించి సరైంది-

1. ఆక్సీజన్ అవసరం ఉండదు
2. శక్తి తక్కువగా వెలువడుతుంది
3. ఆల్కహాల్ లాంటి మాధ్యమిక పదార్థాలు వెలువడతాయి

ఎ) 1, 2 బి) 1, 3 సి) 1, 2, 3 డి) 2, 3

**30.** బాష్పోత్సేకం అంటే ఏమిటి?

ఎ) మొక్కలు నీటిని, నీటిఆవిరి రూపంలో కోల్పోవడం

బి) సముద్రాల నుంచి నీరు, నీటిఆవిరి రూపంలోకి మారడం

సి) జీవులు శ్వాసక్రియలో నీటిఆవిరిని విడుదల చేయడం

డి) నీరు, నీటిఆవిరి రూపంలోకి మారడం

**31.** వాయు శ్వాసక్రియకు చెందనిది ఏది?

ఎ) గ్లైకాలిసిస్ బి) క్రెబ్స్‌వలయం

సి) ఎలక్ట్రాన్ రవాణా డి) కిణ్వప్రక్రియ

**32.** కింది వాటిలో భిన్నమైన జీవి ఏది?

ఎ) ఆవు బి) మేక

సి) కుందేలు డి) పులి

## సమాధానాలు

1)ఎ 2)బి 3)సి 4)ఎ 5)డి 6)సి 7)బి 8)ఎ 9)బి 10)డి 11)సి 12)డి 13)సి 14)డి 15)బి 16)సి 17)బి 18)ఎ 19)డి 20)ఎ 21)డి 22)ఎ 23)ఎ 24)డి 25)సి 26)డి 27)సి 28)బి 29)సి 30)ఎ 31)డి 32)డి